https://teluguislam.net



# సమాధి శిక్ష నుంచి శరణు వేడే దుఆలు

## 163వ అంశం :

దైవప్రవక్త (సల్లం) ఈ క్రింది వాక్యాలతో సమాధి శిక్ష నుంచి రక్షణ కోరుకునేవారు:

عَنْ اَبِیْ هُرَیْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ کَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ یَدْعُوْ ((اَللّٰهُمَّ اِنِّیْ اَعُوْذُبِکَ مِنْ عَذَابِ الْقَبْرِ وَ مِنْ عَذَابِ النَّارِ وَ مِنْ فِتْنَةِ الْمَحْیَا وَ الْمَمَاتِ وَ مِنْ فِتْنَةِ الْمَسِیْحِ الدَّجَّالِ)) رَوَاهُ الْبُخَارِیُّ

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రార్థించేవారు:

అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి
వమిన్ అజాబిన్నారి, వ మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్
మమాతి వమిన్ ఫిత్ నతిల్ మసీహిద్దజ్జాలి.

ఓ అల్లాహ్! నేను సమాధి శిక్ష నుంచి, నరక శిక్ష నుంచి, జీవన్మరణాల ఉపద్రవాల నుంచి, మసీహ్ దజ్జాల్ ఉపద్రవం నుంచి నీ రక్షణ కోరుకుంటున్నాను. (బుఖారీ)[1]

## 164వ అంశం :

సమాధి శిక్ష నుంచి శరణు వేడుకోవటానికి మరో ప్రార్థన

عَنْ عَائِشَةَ رَضِیَ اللّٰهُ عَنْهَا اَنَّهَا قَالَتْ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ ((اَللّٰهُمَّ رَبَّ جِبْرَائِیْلَ وَ مِیْکَائِیْلَ وَ رَبَّ اِسْرَافِیْلَ اَعُوْذُبِکَ مِنْ حَرِّ النَّارِ وَمِنْ عَذَابِ الْقَبْرِ)) رَوَاهُ النَّسَائِیُّ (صحیح)

హజ్రత్ ఆయిషా (రజి. అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రార్థించారు:

అల్లాహుమ్మ రబ్బ జిబ్రాయీల వమీకాయీల వరబ్బ
ఇస్రాఫీల అవూజు బిక మిన్ హర్రిన్నారి వ మిన్ అజాబిల్ ఖబ్రి.

ఓ అల్లాహ్! జిబ్రయీల్, మీకాయీల్ (దూతల)కు ప్రభువా! నేను నరక తాపం నుంచి, సమాధి శిక్ష నుంచి నీ శరణు వేడుకుంటున్నాను. (నసాయి-సహీహ్)[2]

గమనిక :- మక్కా బహుదైవారాధకులు దైవదూతల్ని దేవుని భాగస్వాములనో లేక దేవుని కుమార్తెలనో అనుకునేవారు. పై దుఆలోని ప్రారంభవాక్యాల్లో దైవప్రవక్త (సల్లం)

---

1) కితాబుల్ జనాయెజ్ బాబుత్తఅవ్వుజు మిన్ అజాబిల్ ఖబ్రి
2) కితాబుల్ ఇస్తిఅజహ్ బాబుల్ ఇస్తిఅజతి మిన్ హర్రిన్నారి. (2/5092)

https://teluguislam.net



"జిబ్రయీల్ మీకాయీల్ దూతలకు ప్రభువా!" అని చెప్పి ఆ బహుదైవత్వ విశ్వాసాన్ని ఖండించారు. దూతలు దేవుని కుమార్తెలుగాని, ఆయన భాగస్వాములుగాని కారనీ, నిజానికి వారు ఆయన చేత సృష్టించబడిన ఓ నిస్సహాయ సృష్టి అని బోధించారు.

## 165వ అంశం :

సమాధి ఉపద్రవం నుంచి శరణువేడుకునే ప్రార్థన.

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ سَمِعْتُ اَبَا الْقَاسِمِ ﷺ يَقُوْلُ فِیْ صَلَاتِهٖ (( اَللّٰهُمَّ اِنِّیْ اَعُوْذُبِکَ مِنْ فِتْنَةِ الْقَبْرِ وَ مِنْ فِتْنَةِ الدَّجَّالِ وَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَ الْمَمَاتِ وَ مِنْ حَرِّ جَهَنَّمَ )) رَوَاهُ النَّسَائِیُّ (صحیح)

అబుల్ ఖాసిమ్ (సల్లం) నమాజులో ఈ విధంగా ప్రార్థిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూహురైరా (రజి) తెలియజేశారు:

అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ ఫిత్‌నతిల్ ఖబ్‌రి వమిన్ ఫిత్ నతిద్దజ్జాలి వమిన్ ఫిత్ నతిల్ మహ్‌యా వల్ మమాతి వమిన్ హర్రి జహన్నమ"

ఓ అల్లాహ్! నేను సమాధి ఉపద్రవం నుంచి, దజ్జాల్ ఉపద్రవం నుంచి జీవన్మరణాల ఉపద్రవం నుంచి ఇంకా నరకతాపం నుంచి నీ శరణు వేడుకుంటున్నాను.

(నసాయి - సహీహ్)[1]



1) కితాబుల్ ఇస్తిఅజహ్ బాబుల్ ఇస్తిఅజతి మిన్ హర్రిన్నారి. (2/5093)